# నామినేషన్ల జాతర

## ఉమ్మడి జిల్లాలో 90 దాఖలు

మహబూబ్‌నగర్, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల సమయం ముగియనుండడంతో అభ్యర్థుల్లో అలజడి ఊపందుకున్నది. అధికార పార్టీ నేతలు బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో స్వతంత్ర అభ్యర్థులతోపాటు ఇతర పార్టీల నేతలు నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ఆత్రుత కనబరుస్తున్నారు. ఈనెల 10వ తేదీ నామినేషన్ల స్వీకరణకు తుది సమయం కావడంతో ఆశావహులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్ల దాఖలుకు గురువారం ఆసక్తి చూపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి 11 నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్‌ఎస్ నుంచి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. జడ్చర్లకు బీఆర్‌ఎస్ నుంచి లక్ష్మారెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మక్తల్ నియోజకవర్గం నుంచి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరఫున నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి శ్రీహరి, బీఎస్పీ వర్కటం జనార్దన్‌రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు. వనపర్తికి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బీఎస్పీ నుంచి చిన్న రాములు, ప్రజాఏక్త పార్టీ నుంచి కమ్మరి సూర్యప్రకాశ్, అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుంచి కుందేళ్ల అర్జున్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమేశ్‌గౌడ్ తోపాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నారాయణపేట నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బీజేపీ నుంచి రతంగ్‌పాండురెడ్డి, కాంగ్రెస్ నుంచి పర్నికరెడ్డి, బీఎస్పీ నుంచి బోదిగల శ్రీనివాస్, తెలుగు కాంగ్రెస్ నుంచి సంజీవ్‌రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నుంచి బీరం విజయ తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. గద్వాల నియోజకవర్గం నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బండ్ల జ్యోతి బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కల్వకుర్తిలో బీజేపీ నుంచి తల్లోజు ఆచారి, స్వతంత్ర్య అభ్యర్థులతోపాటు పలు పార్టీల నుంచి తమ నామినేషన్లను సంబంధింత అధికారులకు అందజేశారు. అలంపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు, అచ్చంపేట నియోజకవర్గం నుంచి గువ్వల అమల బీఆర్‌ఎస్ నుంచి తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఆయా నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులతోపాటు ఇతర పార్టీల నేతలు కూడా నామినేషన్లను దాఖలు చేసేందుకు కేవలం ఈరోజు మాత్రమే అవకాశం ఉంది. ఉదయం నుంచి నామినేషన్లు అత్యధికంగా దాఖలయ్యే అవకాశం ఎక్కువ ఉందని సంబంధింత అధికారులు తెలియజేశారు.

# ధూం..ధాంగా..

- అట్టహాసంగా ఎన్నికల నామినేషన్ల జాతర
- దాఖలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పాలమూరు, వనపర్తిలో బీఆర్‌ఎస్ భారీ ర్యాలీలు
- డీజే మోతల హోరు.. డప్పుల మధ్య డ్యాన్స్‌ల జోరు
- గులాబీమయంగా మారిన నియోజకవర్గ కేంద్రాలు
- ఎడ్లబండిపై వచ్చి నామినేషన్ వేసిన నిరంజన్‌రెడ్డి
- వేలాది అభిమానుల మధ్య దాఖలు చేసిన శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్‌కు భారీగా హాజరైన జనం

మహబూబ్‌నగర్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలో గురువారం నామినేషన్లు జోరందుకున్నాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థులు భారీ ర్యాలీలు, జన జాతర మధ్య దాఖలు చేశారు. డీజేలతో గులాబీ జెండాలు చేతబట్టుకుని కార్యకర్తలు వెంట రాగాఎన్నికల అధికారులకు నామినేషన్లను సమర్పించారు. దారిపొడవునా డ్యాన్స్‌లు, కేరింతలతో హోరెత్తిపోయింది. కేసీఆర్ జిందాబాద్.. బీఆర్‌ఎస్‌కి జై అంటూ నినదించారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ఆయా నియోజకవర్గ కేంద్రాలు జన జాతరను తలపించాయి. ఎక్కడ చూసినా గులాబీ కండువాలు, జెండాలే దర్శనమిచ్చాయి. డీజే మోతల మధ్య యువత డ్యాన్స్‌తో ఊగిపోయారు. 'గులాబీల జెండాలమ్మ .. 'దేఖలేంగే.. దేఖ్‌లేంగే'.. పాటలు దుమ్ములేపాయి. ఈ పాటలకు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున నృత్యాలు చేశారు. మహిళలు బొడ్డెమ్మలతో అలరించారు. దారిపొడవునా వేలాదిమంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో వచ్చిన జనసంద్రాన్ని చూస్తే గులాబీ గెలుపు ఖాయమైందని స్పష్టంగా తేలింది. ఊరూవాడ నుంచి కదిలివచ్చిన కార్యకర్తల నినాదాలతో పట్టణాలు హోరెత్తాయి. ప్రతి కార్యకర్తల చేతిలో గులాబీ జెండాలు రెపరెపలాడాయి. సెంటిమెంట్‌ను పాటిస్తూ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి బయలు దేరారు. ముందుగా పలు ఆలయాలు, మసీదులు, చర్చిల్లోల ప్రార్థనలు నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన తల్లిదండ్రుల సమాధుల వద్ద పూలమాలలు వేసి మొక్కారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచార వాహనం ఎక్కి రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ సమర్పించారు. అలాగే వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి తన తల్లిదండ్రుల చిత్రపటాలకు పులమాలలు వేసి మొక్కిన అనంతరం చింతల ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భారీ ర్యాలీ మధ్య ఎడ్ల బండి పై బయలు దేరి నామినేషన్ దాఖలు చేశారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గంగాపురంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత జడ్చర్లకు భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. దేవరకద్ర ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ ర్యాలీ మధ్య నామినేషన్ దాఖలు చేశారు. మక్తల్‌లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేటలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సా దాసీదాగా నామినేషన్లుల దాఖలు చేశా రు. అలంపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో కలిసి నామినేషన్ సమర్పించారు. నిమినేషన్లకు ఇంకా ఒక్క రోజు గడువు మాత్రమే ఉండటంతో చివరి రోజు భారీ సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉన్నది.

# ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

వెల్దండ నవంబర్ 9: ప్రేమజంట ఆత్మహత్యా యత్నం చేసుకున్న ఘటన వెల్దండ మండలంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మాడ్గుల మండల కేంద్రానికి చెందిన 15ఏండ్ల యువతి హైదరా బా ద్‌లో 9వ తరగతి చదు వుతున్నది. హైదరాబాద్‌లో కారు మెకానిక్‌గా పనిచేసే వెల్దండ మండలం పెద్దాపూర్‌కు చెందిన 19ఏండ్ల యువకుడితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. యువకుడు ఇటీవల హైదరాబాద్ నుంచి వచ్చి ఆమనగల్లులో కారు మెకానిక్‌గా పనిచేస్తున్నా డు. ప్రేమ వ్యవహారంలో ఇటీవల ఇద్దరి కుటుంబ సభ్యుల మధ్యగొడవ చోటుచేసుకున్నది. అయితే ఇద్దరు పెండ్లి చేసుకోలేమని, చనిపోవాలని నిర్ణయించుకున్నారు. బుధవారం సాయంత్రం పెద్దాపూర్ రెవెన్యూ శివారులోని స్పెక్ట్రా వెంచర్‌లోకి వెళ్లి పురుగుల మందు తాగడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గురువారం ఉదయం స్థానిక రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఇరువురిని కల్వకుర్తి దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓవైసీ దవాఖానకు తరలించారు. వెల్దండ ఏఎస్సై కుమారస్వామి పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

- 45 మొక్కలు స్వాధీనం
- విలువ రూ.4.50లక్షలు
- వివరాలు వెల్లడించిన ఆబ్కారీ సీఐ గోపాల్

# గంజాయి మొక్కలు పట్టివేత



గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నఆబ్కారీ శాఖ అధికారులు

గద్వాల అర్బన్, నవంబర్ 9: చట్టప్రకారం గంజాయి మొక్కలు సాగు చేసినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆబ్కారీ శాఖ సీఐ గోపాల్ పేర్కొన్నారు. సీఐ కథనం ప్రకారం.. బుధవారం గట్టు మండలంలోని బలిగెరలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు సమాచారం అందింది. తన బృందంతో బలిగెర శివారు ప్రాంతాల్లో తనిఖీలు చేయగా.. గ్రామానికి చెందిన ఈరన్న పొలంలో గంజా యి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 45 గంజాయి మొక్కలు ఉన్నట్లు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శాంపిల్ నేపథ్యంలో కొన్ని మొక్కలను పక్కకు పెట్టి మిగతా మొక్కలను కాల్చివేసినట్లు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.4.50లక్షలు ఉంటుందని తెలియజేశారు. అనంతరం మొక్కలు సాగుచేసిన ఈరన్నను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. ఈరన్నకు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో డీటీ ఎఫ్ బానోత్ పటేల్, ఆబ్కారీ శాఖ ఎస్సైలు రాజేందర్‌రెడ్డి, కృష్ణ, సిబ్బంది వేణు, మహేశ్, రాజు, షబ్బీర్ తదితరులు ఉన్నారు.

# అతివలకు ఆరోగ్యమస్తు

- మహిళల వైద్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి
- పతి మంగళ వారం నిపుణులతో వైద్య పరీక్షలు
- ఎనిమిది రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స
- జిల్లాలోని మూడు పీహెచ్‌సీల్లో కొనసాగుతున్న సేవలు



మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

అలంపూర్, నవంబర్ 7 : మారుతు న్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యా ధులు కూడా పెరుగుతున్నాయి. ఈక్రమంలో ప్రధానంగా మహిళలకు ఎనిమిది రకాల పరీక్షలు నిర్వహించేందుకు తెలంగాణ సర్కారు ఆరోగ్య మహిళ కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఆరోగ్య సమస్యల ను మొదట్లో గుర్తిస్తేనే ఎంతో మంచిది. చాలా మటుకు మహిళలు కొన్ని సమస్యలను బయటకు చెప్పుకోలేరు. మరికొందరు వైద్యానికి డబ్బులు లేవని అలాగే ఉండిపోతారు. ఈక్రమంలో నోటి క్యాన్సర్, రక్త హీనత, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్, రుతుస్రావపు సమస్యలు, శరీర బరువు, లైంగిక వ్యాధులు, సూక్ష్మపోషక లోపాలు ఇతర ఆరోగ్య సమస్యలపై నిర్లక్షం వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధులన్నింటికీ ఉచిత సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'ఆరోగ్య మస్తు' పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లాలో మహిళా వైద్యాధికారులు విధులు నిర్వర్తించే అలంపూర్ మండలంలోని క్యాతూర్, మానవపాడు, మల్దకల్ మొత్తం మూడు పీహెచ్‌సీలను ఎంపిక చేసి వైద్య సేవలు అందిస్తున్నారు.

**ప్రతి మంగళ వారం పరీక్షలు..**

ఎంపిక చేసిన పీహెచ్‌సీల్లో ప్రతి మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ రోజు కేవలం మహిళలకు మాత్రమే పరీక్షలు చేసి చికిత్స అందిస్తారు. ఎనిమిది రకాల వ్యాధులకు ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తారు. స్థానికంగా మెరుగుపడని వ్యాధులకు అవసరమైతే సమీపంలోని జిల్లా దవాఖానలకు రెఫర్ చేస్తారు. మహిళల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించి ఆరోగ్య అంశాలను అందజేయాలనే సంకల్పంతో వైద్య, ఆరోగ్య శాఖ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## మహిళలు వినియోగించుకోవాలి



మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చాలా బాగుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలకు ప్రయో జనకరం. వీలైనంత వరకు పీహెచ్‌సీల్లోనే చికిత్స చేస్తాం. వీలు పడ ని పక్షంలోనే సమీపంలోని పెద్దాసుపత్రికి రెఫర్ చేస్తాం. ప్రాథమికి ఆరోగ్య కేంద్రాల్లో మహిళా వైద్యులు ఉండడం వల్ల నిస్సంకోచంగా సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకుంటున్నారు. ఆరోగ్యమస్తు పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రతి మంగళవారం 50 నుంచి 60 మంది రోగులు ఇక్కడికి వస్తారు.

- డాక్టర్ ప్రసూణారాణి, క్యాతూర్ పీహెచ్‌సీ, అలంపూర్ మండలం

## అవసరమైన వైద్యం అందుబాటులోనే..



మా ఊళ్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండటంతో ఏ ఆరోగ్య స మస్య వచ్చినా వెళ్లి చూయించుకుంటాం. చుట్టుపక్కల ఆసుపత్రులు లేకపోతే సమీపంలోని పట్టణానికి వెళ్లి చూయించుకునోటోళ్లం. దీంతో సమయం వృథా కాగా డబ్బు కూడా ఖర్చయ్యేది. ఆరోగ్య మస్తు పథకం రావడం వల్ల ప్రతి మంగళవారం దవాఖానలో మహి ళలకు ప్రత్యే కమైన చికిత్స అందుతున్నది. వైద్యుల పలుకరింపు, వైద్యసేవలు బాగున్నాయి.

- సరళమ్మ, గృహిణి, క్యాతూర్, అలంపూర్ మండలం